సమస్యలు పరిష్కరించాలని గవర్నర్‌కు వినతి

సిద్దిపేట, డిసెంబర్ 23 : ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు తమ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలెక్టరేట్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు బాల కిషన్, కృష్ణవేణి తాము వినతిపత్రం అందజేయగానే గవర్నర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి సమస్యను వివరిస్తానని తెలియజేశారు.

గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు వినతి పత్రం అందిస్తున్న సమగ్ర-శిక్షా ఉద్యోగుల సంఘం నాయకులు

గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి

హుస్నాబాద్‌రూరల్, డిసెంబర్ 23 : మండలంలోని జిల్లెలగడ్డలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్‌లో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, వంట గదిని పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచిందని, మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. హాస్టల్ పరిసర ప్రాంతాల్లో చెట్ల పొదలు తొలిగించి పాఠశాల గ్రౌండ్‌లో ఉపయోగపడే పండ్ల మొక్కలు

జిల్లెలగడ్డలోని గురుకులంలో వాటర్‌ప్లాంట్‌ను పరిశీలిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

నాటాలని సూచించారు.

జక్కాపూర్ ఉన్నత పాఠశాలకు సామాగ్రి బహూకరణ

నారాయణరావుపేట, డిసెంబర్ 23 : మండల పరిధిలోని జక్కాపూర్ ఉన్నత పాఠశాలకు సోమవారం గ్రామానికి చెందిన ఎన్నారై మొసర్ల జానకి మాధవరెడ్డి 50 స్టడీ చైర్లు, ప్లాంక్‌లను బహూమతిగా అందజేశారు. ఈ సందర్భంగా దాత జానకి మాధవరెడ్డి మాట్లాడుతూ ఎలాంటి వసతులు లేనటు వంటి సమయంలో కష్టపడి ఉన్నత చదువులు అభ్యసించి అమెరికాలో స్థిరపడినట్లు గుర్తు చేశారు. ఇప్పుడు పరిస్థితులు మారాయని విద్యార్థులకు అన్ని రకాల వసతులు ఉన్నాయని, విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. అనంతరం గణిత

సమావేశంలో మాట్లాడుతున్న దాత జానికి మాధవరెడ్డి

ఫోరం నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని ఈర్ల సౌమ్యను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయుడు షౌకత్ అలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బంజెరను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

మద్దూరు(ధూళిమిట్ట),డిసెంబర్ 23 : మద్దూరు మండలంలోని మర్మాముల గ్రామ శివారు బంజెరను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం తహసీల్‌లోని ఏఎస్‌వో మహేందర్‌కు గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బంజెరను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులుపడుతున్నామని తెలిపారు. నూతన గ్రామ పంచాయతీ కోసం పార్టీలకతీతంగా గ్రామస్తులమంతా ముక్తకంఠంతో ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ జిలానీ, సీపీఐ మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ కరు

ఏఎస్‌వోకు వినతి పత్రాన్ని అందిస్తున్న బంజెర గ్రామస్తులు

ణాకర్, నాయకులు సుందరగిరి సత్యనారాయణ, నిష్కాంత్‌రెడ్డి, వేచరేణి కనకయ్య, ఇండ్ల చంద్రమౌళి, సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణ, చిగుళ్ల రాములు, విద్యాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెలవుపై ఈవో.. సిబ్బంది అయోమయం

చేర్యాల, డిసెంబర్ 23 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఆలయ పుల్ అడిషనల్ చార్జి ఈవో పేరిట నాలుగేండ్లుగా హైదరాబాద్ దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆలూరి బాలాజీశర్మ విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 31న ఈవో బాలాజీ రిటైర్ కానున్న క్రమంలో మూడు రోజుల కింద సెలవు పెట్టి వెళ్లిపోవడంతో స్థానికంగా అయోమయం నెలకొన్నది. ఈ నెల 29న స్వామి వారి కల్యాణోత్స కార్యక్రమం ఉన్న నేపథ్యంలో మూడేండ్లుగా స్వామి వారి కల్యాణోత్సవం, ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించిన ఆలయ ఈవో బాలాజీ సెలవు పెట్టడం వెనుక మతలబు ఏమిటని పలువురు చర్చిస్తున్నారు. స్వామి వారి కల్యాణోత్సవం రోజున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించే సమయంలో అధికార పార్టీ నేత చిన్నచిన్న కారణాలతో ఈవోపై ఫైర్ అయ్యారు. తిరిగి కల్యాణోత్సవం రోజున గతేడాది పరిస్థితులు ఏర్పడితే రిటైర్ అయ్యే ముందుకు తనకు చికాకులు ఎందుకు అనుకొని సెలవు పెట్టి ఉండవచ్చని ఆలయవర్గాలు అంటున్నాయి. స్వామి వారి కల్యాణోత్స వం ఈ నెల 29న నిర్వహించనుండడంతో గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన డిప్యూ టీ కమిషనర్ రామకృష్ణా రావు, మల్లన్న ఆలయ రెగ్యులర్ ఈవో టంకశాల వెంకటేశ్, దేవాదాయశాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయంలో విధులు నిర్వహించే రామాంజనేయులు, ఈవో అంజనీదేవి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో వినోద్‌రెడ్డిలలో ఒకరు కొమురవెల్లి మల్లన్న ఆలయ ఈవోగా రానున్నట్లు తెలిసింది. ఏది ఏమైనప్పటికీ ఆలయ ఈవో బాలాజీ సెలవులో వెళ్లడం స్థానికంగా చర్చనీయంగా మారింది.

స్వామి వారి మూలవిరాట్ దర్శనం నిలిపివేత

చేర్యాల, డిసెంబర్ 23 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి కల్యాణోత్సవం, బ్రహ్మోత్సవాల సందర్భంగా మల్లన్న మూలవిరాట్, గర్భగుడిని సుందరీకరించే భాగంలో ఆదివారం రాత్రి నుంచి ఆలయవర్గాలు మూలవిరాట్ దర్శనం నిలివేశారు. ప్రతి ఏడాది కల్యాణోత్సవం ముందు గర్భగుడి, స్వామి వారి విగ్రహాలు, అమ్మవార్ల విగ్రహాలను పంచరంగులతో సుందరీకరించడం అనవాయితీ ఈ క్రమంలో దర్శనాలను ఆలయ వర్గాలు నిలిపివేశాయి. సోమవారం ఉదయం నుంచి మల్లికార్జున స్వామి, బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మల ఉత్సవమూర్తులకు

ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహిస్తున్న ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్

ఆ లయ అర్చకులు దర్శనం కోసం అర్థమండపంతో ప్రత్యేక ఏర్పాట్లు చేసి పూజలు ప్రారంభించారు. అనంతరం భక్తులకు ఉత్సవ మూర్తుల దర్శనాలను ప్రారంభించారు.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
ప్రధాన కార్యాలయం: వరంగల్ ప్రాంతీయ కార్యాలయం: సిద్దిపేట
బ్రాంచి: సిద్దిపేట మార్కెట్ ఏరియా-8173

స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయం)
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, సిద్దిపేట మార్కెట్ ఏరియా శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **రుణగ్రహీత: శ్రీమతి కొమ్మెర మంగ భర్త తిరుపతి రెడ్డి, మొబైల్ నెం.9652183582, సహ-రుణగ్రహీత: శ్రీ కొమ్మెర తిరుపతి రెడ్డి తండ్రి రాజిరెడ్డి,** నివాసం: ఇం.నెం. 2-92, చౌడారం గ్రామం, చిన్నకోడూర్, సిద్దిపేట-502310, Housing-Loan-A/c No. 73196147389 వారికి **10-09-2024** తేదీనాల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా **సిద్దిపేట మార్కెట్ ఏరియా శాఖ (8173)** వారి నోటీసులో తెలిపిన మొత్తం **10-09-2024** నాటికి **రూ.64,63,861/- (అరవై నాలుగు లక్షల ఆరవై మూడు వేల ఎనిమిది వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే)** + వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు. మీరు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ।।వాటితో కలిపి పై సదరు మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు వంతున 10-09-2024 నుండి వర్తింపుతో భవిష్యత్ వడ్డీ కూడా చెల్లించాలి.

సదరు డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత రుణగ్రహీతలు/హామీదారులు మిగిలిన మొత్తాన్ని తిరిగి చెల్లించటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద ఆతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **18 డిసెంబర్ 2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **10-09-2024** నాటికి **రూ.64,63,861/- (అరవై నాలుగు లక్షల ఆరవై మూడు వేల ఎనిమిది వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, ఛార్జీలు, ఖర్చులు కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, సిద్దిపేట మార్కెట్ ఏరియా శాఖ** చార్జీకు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 8లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

ఎస్ఆర్ఓ సిద్దిపేట్ వద్ద రిజిస్టర్ అయిన, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట మండలం, పున్నాల గ్రామం వద్ద గల, 242 చ.గజాలలో రోడ్ ప్రభావిత ఏరియా 32.98 చ.గజాలు తగ్గించిన తర్వాత 209.02 చ.గజాలు విస్తీర్ణం ఏరియా, సర్వే నెం.54 గల, ప్లాట్ నెం.107 మరియు 108 కలిగిన స్థిరాస్తి ఇంటి బిల్డింగ్ యావత్తు, **సరిహద్దులు: తూర్పు:** 21 అడుగుల రోడ్, **పడమర:** 21 అడుగుల రోడ్, **ఉత్తరం:** ప్లాట్ నెం.106 మరియు 109, **దక్షిణం:** 30 అడుగుల రోడ్.

తేది: 18-12-2024, ప్రదేశం: సిద్దిపేట **సం/-అధీకృత అధికారి, APGVB, సిద్దిపేట**

గజ్వేల్: రైతులను సన్మానిస్తున్న ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి

సిద్దిపేట టౌన్ : రైతు సంఘాల నేత గడీల బైరవరెడ్డిని సన్మానిస్తున్న నేతలు

రాయపోల్ : రైతు వేడుకలో పాల్గొన్న మండల విధ్యాధికారి సత్యనారాయణ రెడ్డి

దేశానికి వెన్నుముక 'రైతన్న'

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

రాయపోల్ డిసెంబర్ 23 : మండలంలోని కొత్తపల్లి ఏంపీఎస్ పాఠశాలలో సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా కిసాన్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయపోల్ మండల విధ్యాధికారి సత్యనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశానికి వెన్నుముక రైతు అలాంటి రైతును గౌరవించుకోవాలని తెలిపారు.

తొగుటలో..

తొగుట, డిసెంబర్ 23 : తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవాన్ని పెద్దమాసాన్‌పల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ డెవెలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు మట్ట రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు మోతాదుకు మించి రసాయనిక ఎరువులు పురుగుల మందు వాడడం వలన నేల వాయువు అన్ని కాలుష్యం అవుతున్నాయి.

చేర్యాలలో..

చేర్యాల, డిసెంబర్ 23 : పట్టణంలోని పంచతంత్ర పాఠశాల ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు రైతుల వేషధారాణలతో అందరినీ ఆకట్టుకున్నారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 23 : కాంగ్రెస్ సర్కారు ఏర్పాడి ఏడాది కాలం పూర్తి అయిన రెండో సంవత్సరంలో అడుగిడిన మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఆరుగ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని తెలంగాణ రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గడీల బైరవరెడ్డి ప్రశ్నించారు. రైతు సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని సిద్దిపేటలో ఘనంగా నిర్వహించారు.

చేర్యాలలో రైతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గజ్వేల్‌లో..

గజ్వేల్, డిసెంబర్ 23 : జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని గజ్వేల్ వ్యవసాయ మర్కెట్ యార్డు ఆవరణలో ఉత్తమ రైతులకు ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ రైతేలేనిదే రాజ్యం లేదని, ఆరుగాలం రైతులు కష్టపడి పంటలు పండించడంతోనే నేడు రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు.

పెద్దమాసాన్‌పల్లిలో రైతులతో మాట్లాడుతున్న తెలంగాణ డెవెలప్‌మెంట్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు

హుస్నాబాద్, డిసెంబర్ 23 : రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థ విషయంలో పూర్తిగా విఫలం చెందిందని ట్రస్మా చీఫ్ అడ్వైజర్, స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు అన్నారు. సోమవారం ఆయన హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పలు సమస్యలు గుర్తించాలన్నారు. తనను ఎమ్మెల్సీగా గెలిపించాలని పట్టభద్రులను కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు

ఈ సమావేశంలో ట్రస్మా సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర రాజేందర్, నియోజకవర్గ అధ్యక్షుడు కాయిత నారాయణరెడ్డి, మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, శైలేందర్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సామాజిక సేవ అలవర్చుకోవాలి

చేర్యాల, డిసెంబర్ 23 : సమాజంలోని అన్నివర్గాల ప్రజలు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించడం అలవర్చుకోవాలని ఎస్సై నరేశ్ కోరారు. పట్టణంలోని ఇండియా మిషన్ కంపౌండ్ ఆవరణలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు అందె విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గివింగ్ హ్యాండ్ (ఇచ్చే చేతులు) అనే స్వచ్ఛంద సేవ కార్యక్రమాన్ని సోమవారం ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి, ఉపయోగించకుండా ఉండే వస్తువులు, బట్టలను ఈ ప్రదేశంలో పెడితే అవసరం ఉన్న వారు వాటిని వినియోగించుకుంటారన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు విజయ్‌ను ఎస్సై అభినందించారు. కార్యక్రమంలో ప్రభుదాస్, పీటర్, కోతి యాకుబ్, అమల క్రిస్టోలైట్, ఒనేసిమ్, జెస్సీరాజ్, జోయెల్ రాజ్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో కూలీ మృతి

రాయపోల్, డిసెంబర్ 23 : విద్యుత్ షాక్ తగిలి కూలీ మృతి చెందిన సంఘటన రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా వినుకొండకు చెందిన ఈర్ల అంజిబాబు (19) కూలీ. మూడు నెలల కింద కొండపోచమ్మ కాల్వ నిర్మాణ పనులకు రాయపోల్ మండలం ముంగిసపల్లి పరిధిలోని వీరనగర్ వచ్చి కూలీ పనులు చేస్తున్నాడు. సోమవారం కొండపోచమ్మ కాల్వ నిర్మాణ పనుల్లో భాగంగా ముంగిసపల్లి గ్రామ శివారులో సిమెంటు, కాంక్రీట్‌తో నిండిన వాహనంలో నుంచి కాంక్రీట్ దించుచుండగా ఆ వాహనికి ఆరేపల్లి నుంచి ముంగిసపల్లికి వచ్చే 11కేవీ ఎల్‌టీ లైన్ తీగలు వాహనికి తగిలి ఉన్నాయి. అది గమనించక ఈర్ల అంజిబాబు కాంక్రీట్ వాహనాన్ని తాకడంతో విద్యుత్‌షాక్ తగిలి స్పృహతప్పి పడిపోయాడు వెంటనే గజ్వేల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి సోదరుడు ఈర్ల కొండయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై కృష్ణంరాజు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 23 : ప్రేమించిన అమ్మాయి చనిపోయిందని మనస్తాపంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొన్నాల గ్రామ శివారులో గల టీహెచ్‌ఆర్ నగర్‌లో చోటు చేసుకుంది. సోమవారం సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండపాక మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మంతూరి నితీశ్ (25) తండ్రి చనిపోవడంతో కొంత కాలం నుంచి తల్లి, చెల్లితో కలిసి పొన్నాల టీహెచ్‌ఆర్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. నితీశ్ టైల్స్ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే నితీశ్ ఓ అమ్మాయిని ప్రేమించాడు. తను ప్రేమించిన అమ్మాయి, తన కులాలు వేరు కావడంతో పెళ్లి విషయంలో మనస్పర్థలు రాగా.. ప్రేమించిన అమ్మాయి గత జూలైలో పురుగుల మందు తాగి మృతిచెందింది. దీంతో ప్రియురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నితీశ్‌పై కేసు నమోదు కావడంతో జైలుకు వెళ్లి వచ్చాడు. అయితే ఆదివారం తల్లి, చెల్లి బంధువుల ఇంటికి వెళ్లిన క్రమంలో తను ప్రేమించిన అమ్మాయి చనిపోయిందని మనస్తాపంతో నితీశ్ తను నివాసం ఉంటున్న ఇంట్లో ఉరి వేసుకొని మృతిచెందాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు త్రీ టౌన్ పోలీసులు తెలిపారు.

ఆర్థిక ప్రగతిలో ఉద్యాన శాఖదే కీలకపాత్ర

ఉద్యాన వర్సిటీ వీసీ డాక్టర్ రాజిరెడ్డి

ములుగు, డిసెంబర్ 23 : రాష్ట్రంలో 5.23 లక్షల హెక్టార్ల విసీర్ణంలో ఉద్యాన పంటలను సాగుచేసిన హార్టికల్చర్ రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్నదని ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ రాజిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం ములుగులోని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో వర్సిటీ 10వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవర్సిటీ వీసీ డాక్టర్ రాజిరెడ్డి మాట్లాడారు. పదేండ్లలో విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిని గురించి అధికారులు ప్రసంగించారు. అనంతరం విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ప్రపంచ దేశాలు బయోలాజికల్ క్యాప్చర్ ఆఫ్ కార్బన్ ప్రక్రియకు అధిక ప్రాధాన్య తనిస్తు పరిశ్రమల ద్వారా వెలువడిన వ్యర్థాలతో కాలుష్యాన్ని నిరోదించంతో పాటు చమురు ఉత్పత్తులను పొందుతున్నాయని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త ఉమాశంకర్ సాగరం అన్నారు. ఉద్యాన విశ్వవిద్యాలయం మెరుగైన సేవలనం

ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న వీసీ రాజిరెడ్డి

దిస్తూ భారత దేశంలోని ప్రముఖ సంస్థలలో ఒకటిగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయిల్‌సీడ్ డైరెక్టర్ మతూర్, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, డీన్ ఆఫ్ హార్టికల్చర్ రాజశేఖర్, డైరెక్టర్ ఆఫ్ రెసెర్చ్ లక్ష్మీనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ విజయ, ప్రొగ్రామ్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, ఉద్యాన వర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 23 : సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరమని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. సోమవారం కుకునూరుపల్లి మండల కేంద్రానికి చెందిన పలువురు అనారోగ్యంతో దవఖానలో చికిత్స పొందారు. బాధితులు బాలయ్యకు రూ.37,500, విజయలక్ష్మికి రూ.15 వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎన్ఆర్‌జీఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యురాలు కోల సద్గుణ రవీందర్‌తో కలిసి ఎమ్మెల్సీ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

బాధిత కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

జిల్లా సమీక్షా సమావేశాలకు గజ్వేల్ కళాబృందం

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 23 : తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ గుమ్మడి వెన్నెల ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న జిల్లా సమీక్ష సమావేశాలకు సోమవారం గజ్వేల్ కళాబృందం హాజరయ్యరు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాల గురించి పల్లెల్లో ప్రజలందరికి అర్థమయ్యే విధంగా వివరించాలని సమావేశంలో సూచించారు. భవిష్యత్ కార్యాచరణ గురించి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో టీంలీడర్ పిల్లిట్ల శ్యాం సుందర్, సనువాల కనకయ్య, పిల్లుట్ల ప్రకాశ్, గెంటే హరిప్రసాద్, తండ బిక్షపతి, రాచపల్లి శైలజ తదితరులు పాల్గొన్నారు.

సమీక్షలో గజ్వేల్ గజ్వేల్ కళాబృందం సభ్యులు

చిన్నారుల్లో అవగాహన శక్తిని పెంపొందించాలి

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 23 : పిల్లల్లో అవగాహన శక్తిని పెంపొందించేందుకు అంగన్‌వాడీ సహాయకురాళ్లు కృషిచేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేణుక కోరారు. సోమవారం ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లిలో రిలయన్స్ ఫౌండేషన్, శ్రై ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈసీసీ ప్రాజెక్టులో భాగంగా అంగన్‌వాడీ సహాయకురాళ్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సీఆర్పీలు నారదాసు ఉమాదేవి, మంద భార్గవి అంగన్‌వాడీ సహాయకురాళ్లకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ రాజలింగం, బ్లాక్ కో-ఆర్డినేటర్ సరిత, తదితరులు పాల్గొన్నారు.

బైండోవర్లను ఉల్లంఘిస్తే చర్యలు

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 23 : బైండోవర్లను ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. దుబ్బాక మండలం గంభీర్‌పూర్‌కు చెందిన చేపురి నర్సింహులు గతంలో తహసీల్దార్ ఎదుట బైండ్‌వర్ చేశామని సీఐ వివరించారు. ఈ మేరకు బైండ్‌వరకు సంబంధించిన బ్రీచ్ అమౌంట్ రూ. లక్ష నర్సింహులు కుటుంబ సభ్యులు సోమవారం సీఐ శ్రీనివాస్‌కు అందజేశారు. బైండోవర్ అయి తిరిగి నేరాలకు పాల్పడితే చట్ట ప్రకారం శిక్షిస్తామన్నారు.

ఘనంగా మినీ క్రిస్మస్

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 23 : మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్‌లో ఫాస్టర్ వై. శాంసన్ ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్‌వేడుకలను వైభవంగా నిర్వహించారు. స్థానిక చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఫాస్టర్ సీహెచ్ ప్రభాకర్ బైబిల్ సూక్తులను వినిపించారు. గ్రామంలోని క్రైస్తవులు పాల్గొన్నారు.

బైబిల్ సూక్తులను వినిపిస్తున్న ఫాస్టర్ ప్రభాకర్

నిరుపయోగంగా 'ఇందిరమ్మ' మోడల్ హౌస్

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 23 : మద్దూరు మండల కేంద్రంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో 2012లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ నిరూపయోగకరంగా మారింది. గతంలో ఇండ్ల మంజూరీ సమయంలో లబ్ధిదారులకు ఇంటి నిర్మాణంపై అవగాహన కల్పించేందుకు మండల కేంద్రంలో అప్పటి ప్రభుత్వం మోడల్ హౌస్‌ను నిర్మించింది. ఈ మోడల్